నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 26, మార్చి 2024 | పేజీలు: 04



# మట్టిని మింగేస్తున్నరు



## బోనకల్లు మండల కేంద్రంలో ఇష్టారాజ్యంగా అక్రమ మట్టి తోలకాలు..

- అధికారులు సెలవు దినాల్లో లేని రోజులే వీరికి కాసులు కురిపించే రోజులు?
- మండల కేంద్రంలో ఆ ఇద్దరి మట్టి మాఫియా దారుల దందా
- అధికారులతో అన్ని మాట్లాడుకున్నామంటూ బుకాయింపులు?
- అధికారులను అభాసుపాలు చేయడానికి ప్రయత్నాలు.?
- అర్ధరాత్రి లౌడ్ స్పీకర్లతో ఈ మట్టి తోలకాలు
- మమ్మల్ని అడ్డుకునేది ఎవరు ఆపేది ఎవరు అంటూ వీరి మాటలు
- అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి ?

2 లో..

# హోలీ హోలీల రంగ హోలీ..



- జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు
- హోలీ వేడుకల్లో ఐఏఎస్, ఐపీఎస్ ఉన్నతాధికారులు..

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి.శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి):

**హోలీ హోలీల రంగ హోలీ చమకేలిల** హోలీ అంటూ వనపర్తి జిల్లా కేంద్రంలో ఐఏఎస్, ఐపీఎస్ ఉన్నతాధికారుల తో పాటు పట్టణ ప్రజలు సోమవారం హోలీ వేడుకలు ఘనంగా జరుపుకు న్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ లో ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన హోలీ వేడుకలకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ దంపతులతో పాటు జిల్లా ఎస్పీ మిగతా 2లో..



# మట్టిని తోడేస్తున్నరు..



**(నేటి ఫోకస్ న్యూస్) మాగి ముఖేష్, బోనకల్లు మార్చి 25:**

బోనకల్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రిపూట 12 గంటల సమయంలో ఇష్టారాజ్యంగా మట్టి మట్టితోలకాలు జరుపుతున్నారు. ఇలా ప్రతి రోజు రాత్రి ఈ మట్టి దందా కొనసాగుతూనే ఉన్నది. ఈ దందాను మండల కేంద్రంలో ఉన్న ఇద్దరూ మట్టి మాఫియా దారులు సాగిస్తున్న అక్రమ మట్టి దందా.. రోజు వందల ట్రాక్టర్ల మట్టిని తోలుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఈ మట్టిని బోనకల్ గ్రామంలోని స్మశాన వాటిక వైపు ఆళ్ళపాడు గేటుకు దగ్గరలో ఉన్న రైల్వే మట్టిని అక్రమంగా తోలుకుంటూ అధికారుల కళ్ళు కప్పుతున్నారు. అధికారులు లేని సమయం చూసి అక్రమార్కులు సహజ సంపదను కొల్లగొట్టేస్తున్నారు. అధికారులు లేని సమయమే వీరికి కాసుము కురిపించే రోజులుగా తయారయ్యాయి. అధికారులతో అన్ని మాట్లాడుకున్నాము అంటూ బుకాయింపులు చేస్తున్నారు.? ప్రభుత్వ ఖజానాకు చెందాల్సిన ఆదాయాన్ని వీరి జేబులు నింపుకుంటున్నారు. ఇదంతా ప్రతిరోజు మట్టి మాఫియా దారులు మట్టి అక్రమ తోలకాలు చేస్తున్న పని. అధికారులను అబాస్ పాలు చేయడానికి వీరు చేస్తున్న ప్రయత్నాలు అంతా ఇంత కాదని జోరుగా విమర్శలు వస్తున్నా యి.?గ్రామంలో అర్ధరాత్రి అధిక లౌడ్ స్పీకర్లతో మట్టి ట్రాక్టర్లు నడుపుతూ ప్రజలకు నిద్రాహారాలు లేకుండా చేస్తున్నారు. మమ్మల్ని అడ్డుకునేది ఎవరు.. ఆపేది ఎవరు అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ దందాను అరికట్టేందుకు ప్రభుత్వ అధికారయంత్రాంగం చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారంటూ గ్రామంలో బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మాకు ఎవరు అడ్డు లేరంటూ మట్టి మాఫియా అక్రమార్కులు అడ్డ దారుల్లో తమ దందా కొనసాగిస్తున్నారు. ఈ దందానే స్ఫూర్తిగా తీసుకున్నారో ఏమో కానీ మండల కేంద్రంలో ఆ ఇద్దరు అక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా మట్టితవ్వకాలు సాగించేస్తున్నారు. ఈ దందా జోరుగా సాగుతున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తు న్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికంగా సాగు తున్న మట్టి తోలకాలు అనుమతులు లేనివే అధికం. అయితే ఈ విషయాన్ని అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదంటూ విమర్శలు.

ఇదే అదునుగా చూసుకొని మట్టి మాఫియా దారులు ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. రాత్రి వేళ గుట్టుచప్పుడు కాకుండా మట్టి అక్రమాలను యథేచ్ఛగా సాగిస్తున్నారు. మట్టి తవ్వకాలకు పలువురు జేసీబీ యంత్రాలను సైతం వినియోగిస్తున్నారు. దీంతో భారీ గుంతలు ఏర్పడుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టన్నట్లుగా వ్యవహరిస్తున్నారంటు స్థానికుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు సాగుతున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం అటు వైపు చూడటమే లేదని ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యాన్నే ఆసరాగా చేసుకుని అక్రమార్కులు రెచ్చిపోతున్నారని స్థానికులు చెప్తున్నారు. నిబంధనలను అతిక్రమించి, అనుమతి లేకుండా ఈ మట్టి దందాను కొనసాగిస్తున్నారు. అక్రమ తవ్వకాల దందా విషయమై స్థానికుల నుంచి వ్యతిరేకత వెల్లువెత్తు తిన్న అధికారులు స్పందించకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. అధికారులు అనుమతులు లేకుండా మట్టి తోలకాలు సాగిస్తున్నవారిపై చర్యలు తీసుకుంటారో లేదో చూడాల్సి ఉన్నది..?

# హెూలీ హెూలీల రంగ హెూలీ..

(మొదటిపేజీ తరువాయి..)

రక్షిత కె మూర్తి దంపతులు, గద్వాల ఎస్పీ, అదనపు కలెక్టర్ లు సంచిత్ గంగ్వార్, నగేష్, సాయుధ బలగాల అదనపు ఎస్పి వీరారెడ్డి డిఎస్పీలు వెంకటేశ్వరరావు, కృష్ణ కిషోర్, సీఐ నాగభూషణరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, పట్టణ ఎస్ఐ జయన్న, రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి ఇతర పోలీస్, రెవెన్యూ సిబ్బంది కుటుంబ సమేతంగా పోలీసు బ్యాండ్ మేళాలతో జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకొని అప్పటినుండి పరేడ్ గ్రౌండ్ కు వెళ్లి అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రంగులు కలబోసిన ఉట్టిని కొట్టేందుకు అధికారులు పోటీ పడడంతో కింది స్థాయి అధికారులు ఉద్యోగుల్లోనూ జోష్ నింపింది. ప్రకృతి పండగ అయిన హెూలీని ఘనంగా జరుపుకునేందుకు జిల్లా ఉన్నతాధికారులు తమ అధికారాలు, హెూదాలను పక్కన పెట్టి కిందిస్థాయి అధికారులు, ఉద్యోగులతో సరదాగా కలిసిపోయి పొడిరంగులు ఒకరిపై మరొకరు చల్లుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ, పోలీసు ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు స్వీట్లు పంచి ఆనందం పంచుకున్నారు. అలాగే ఎమ్మెల్యే మెగా రెడ్డి హెూలీ పండుగను పురస్కరించుకొని సోషల్ మీడియా వేదికగా నియోజకవర్గ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.



# చిన్నారుల హెూలీ.. రంగుల కేళీ..

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి జిల్లా కేంద్రంలోని నంది హిల్స్ లో చిన్నారులు హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా దొరికిన పూలను దంచి రంగుల ద్రావణంగా మార్చి ఒకరిపై ఒకరు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి ఏటా ఈ చిన్నారులు ఎక్కడ ఉన్నా కానీ హెూలీ సందర్భంగా ఒకే చోటికి చేరుకొని రంగులు చల్లుకుంటూ గల్లీల వెంట పరుగులు పెడుతూ కేరింతలు కొడుతూ ఎంజాయ్ చేస్తారు. సోమవారం సహజ సిద్ధ రంగులతో ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుని స్నేహ భావాన్ని మరింత పెంపొందించుకున్నారు. కార్యక్రమంలో పూజిత, యశస్విని, సహస్ర (స్వీటి) రక్షిత, జీవన, శృతి, కారుణ్య, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రసాదించే పండుగ హెూలీ..

- **సాహితీ కళా వేదిక అధ్యక్షులు శంకర్ గౌడ్**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వసంత రుతువు రాకతో ప్రకృతిలో వచ్చే మార్పుకు సంకేతంగా జరుపుకునే పండుగ హెూలీ అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. వనపర్తి పట్టణంలో సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో సోమవారం హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లా డుతూ ప్రకృతిలో మాదిరిగానే మనిషి జీవితంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయని వాటన్నిటినీ అధిగ మిస్తూ సంవత్సరానికి ఒక సారి ఎలాంటి భేదభావం లేకుండా అందరు కలిసి రంగులతో జరుపుకునే పండుగ హెూలీ అని ఆయన పేర్కొన్నారు.ఇది భారతీయుల సామాజిక సాంస్కృతిక జీవన ప్రత్యేకతను ప్రబోధిస్తుందని తెలిపారు. నిర్వాహకులు న్యూ టౌన్ కాలనీ పార్క్లో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ కేరింతలతో హెూలీని జరుపుకున్నారు. ఈనాటి హెూలీ సంబరాలలో ప్రజా వైద్యశాల వైద్యులు డా.మురళీధర్, డా.శారద,కళా వేదిక ప్రతినిధులు జనజ్వాల, బైరోజు చంద్రశేఖర్,సత్తార్,గంధం నాగరాజు, బండారు శ్రీని వాస్, బుచ్చిబాబు,ఆర్.డి.యస్, సఖీ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు చిన్నమ్మ థామస్, మింట్ రోసి, రీటా, శ్రీలక్ష్మి, కవిత, శ్రావణి ,యస్. చంద్ర శేఖర్,రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# ఈ నెల 28న బర్రెలక్క పెళ్లి

**ఒక్క వీడియోతో సోషల్ మీడియాలో పాపులర్**

**అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన శిరీష**

**పెళ్లి చేసుకుంటున్నానంటూ వీడియో షేర్**



**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ :** బర్రెలక్క.. రెండు తెలుగు రాష్ట్రాలకు ఈ పేరు గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు ఈవిడ సోషల్ మీడియాలో పెట్టిన ఒకే ఒక్క వీడియోతో ఎంతో పాపులర్ అయ్యింది అందరికీ తెలిసిందే తాను డిగ్రీ పూర్తి చేశానని అయినా కానీ ఉద్యోగం రాలేదని దాంతో బర్రెలు కాస్తున్నానంటూ చేసిన వీడియో బాగా వైరల్ గా మారింది నిజానికి బిఆర్ఎస్ పార్టీ అధికార సమయంలో ఆ వీడియో పెద్ద సంచలనంగా మారింది అదే అదునుగా తనకు వచ్చిన పాపులారిటీని తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు వాడుకుంది ఈవిడ ఎన్నికల నేపథ్యంలో చేసిన హంగామా అంతా ఇంత కాదు కాకపోతే ఆ ఎన్నికల్లో ఆవిడ అంతగా ప్రభావం చూపలేకపోయింది ఎంతోమంది రాజకీయ నాయకులు కొందరు పెద్దసార్లు ఆమెకు సపోర్ట్ చేసినా కూడా ఆమె అంతగా ఓట్లు రాబట్ట లేకపోయింది ఇంకా మరోవైపు మాత్రం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన ఫాలోవర్స్ ని ఆకట్టుకుంటుంది.. తాజాగా ఆమెకు సంబంధించిన ఒక వీడియో వైరల్ గా మారింది తాను పెళ్లి పీటలు లెక్కబోతున్న అంటూ వీడియో షేర్ చేసింది తెలుగు బిగ్ బాస్ సీజన్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్ తో బర్రెలక్క పెళ్లి అని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి అయితే వాటిని శిరీష ఘాటుగానే స్పందించింది.. నేటి ఫోకస్ న్యూస్ జిల్లా ప్రతినిధి జయశంకర్ తో బర్రెలక్క మాట్లాడింది.. కాకపోతే ఇప్పుడు మాత్రం తాను పెళ్లి చేసుకోబోతున్నట్లు స్వయంగా చెప్పుకొచ్చింది ఇందుకు సంబంధించి పెళ్ళికొడుకు నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామ వాసి వెంకటేష్ తో వివాహం జరుగుతుందని బర్రెలక్క తెలిపింది .. పెద్దకొత్తపల్లి మండలం పి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే పెళ్లికి ప్రముఖ సెలబ్రెటీలు పెద్ద సార్లు హాజరవుతున్నట్లు తెలిసింది

# సామినేని ఉదయభానును మర్యాదపూర్వకంగా కలిసి మండల నాయకులు



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు మార్చి 25:** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల మాజీ మండల అధ్యక్షుడు ఇరుగుజానేసు మరియు మండల నాయకులు సామినేని ఉదయభాను ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఎమ్మెల్యే టికెట్ సాధించిన ఉదయభానుకి ధన్యవాదములు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి 175 కి 175 సీట్లు గెలిచే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు ఒక సైనికుల సిద్ధం కావాలని మాజీ అధ్యక్షుడు ఇరుగుజానేసు మాజీ మండల అధికార ప్రతినిధి మర్రి ప్రేమ్ కుమార్ మాజీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కె నభిషాయం ముష్టికుంట గ్రామ నాయకులు ఎస్కే షరీఫ్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు మంద నాగరాజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరల వైయస్ జగన్ అన్న ముఖ్యమంత్రి కావాలని ప్రతి ఒక్కరు ఒక సైనికుల పని చేయాలి వైఎస్ఆర్ కుటుంబాన్ని ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# ఘనంగా హెూలీ సంబరాలు

**రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మల్లారెడ్డి, జంపన ముద్ధం**






**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి:** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని న్యూ బోయిన్ పల్లి, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో పిల్లలు, పెద్దలు హెూలీ పండుగను ఘనంగా జరుపుతున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి బోయిన్ పల్లి లోని తన నివాసంలో హెూలీ సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులతో కలిసి రంగులు చల్లుకుంటూ సంతోషంగా గడిపారు. ప్రజలంతా సుఖశాంతులతో హెూలీ వేడుకలను జరుపుకోవాలని ఆయన కోరారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముధం నరసింహా యాదవ్ లు డివిజన్, నియోజకవర్గ ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రసాయనిక రంగులు కాకుండా కృత్రిమ రంగులతో హెూలీ సంబరాలు జరుపుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వీట్ బాక్స్ లు పంపించేశారు.

# దండు మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీ గణేష్**





**ఫోకస్ న్యూస్, న్యూస్, కంటోన్మెంట్:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ మూడో వార్డు బాలంరాయి లోని దండు మారెమ్మ ఆలయంలో, పాల్గుణ పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ కథ, మరియు అన్నదాన కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గణేష్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ వ ా ట్లా డ ు తూ ా . . . కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, దండు మారెమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త సంజీవరెడ్డి, దుర్గా రవి మహేష్ కుమార్ రవికుమార్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యూ రాఘవేంద్ర నగర్‌లో ఘనంగా హెూలీ వేడుకలు

## హెూలీ సంబరాల్లో పాల్గొన్న మహేష్ యాదవ్



**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** నాచారం న్యూ రాఘవేంద్ర నగర్ కాలనీలో కాలనీవాసులు జరుపుకున్న హెూలీ సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్ ఈ సందర్భంగా కాలనీ వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయన్నారు హెూలీ పకృతిలో లభించే మోదుగు చెట్ల పూల నుంచి రంగుల తీసి కేరింతల మధ్య చల్లుకోవడం అందరికీ ఆనందాన్ని ఇస్తుందని ప్రజలందరినీ ఏకం చేసే పండుగ హెూలీ చిన్నపిల్లలు పెద్దలు తేడా లేకుండా జరుపుకునే పండుగ హెూలీనేనని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పిల్లలు పాల్గొన్నారు

# కుల మతాల కచ్చితంగా రంజాన్ పండుగ



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి:** పవిత్రమైన రంజాన్ పండుగ పర్వదినని పురస్కరించుకొని, ఐకె ప్యాలెస్ లో మంగళవారం నాడు ఇఫ్తార్ పార్టీ ఘనంగా నిర్వహించారు. హకీం భాయ్, జబ్బార్, జాఫర్ భాయ్, ల ఆహ్వాన మేరకు కార్పొరేటర్ ముద్ధం నరసింహ యాదవ్ హాజరయ్యారు. ప్రార్థన చేసిన ముధం నరసింహ యాదవ్ కు మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రే జంగయ్య, నియోజకవర్గం మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ ఇజాజ్ భాయ్, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, మైనార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రచురణకోసం

### శ్రీయుత సంపాదకులు,

ఫోకస్ న్యూస్ - తెలుగు దినపత్రిక గారికి..

శీర్షిక:శ్రమజీవులపోరాటం



కంటి కునుకు కరువైన
మెతుకు పోరాటంలో అలసిన
సగటుజీవి ఆక్రందనలు!
శ్రమజీవుల కన్నీటి ధారలు!
రెక్కాడినా డొక్కైనా నిండని
రేపటికి రూపంలేని
అయోగ్యులు!
ధీనబతుకులకు నిలువుటద్దాలు!
కూడు గూడు లేని అభాగ్యులు!
కొమ్మల్లో రెమ్మల్లో దాక్కొనే
తలో గూటిపక్షులై
నిలువు దోపిడీతో ఆశక్తులై
అసంఘటిత రంగం బాధితులై
తల్లిదండ్రులదీ తలోదారి
వలస జీవుల అవస్థలు!
బడుగు బలహీన వర్గాల దీనగాథలు!
ఈ చరితకు అంతం లేదా?
మనుషులుగా పుట్టడం పాపమా?
ఆశక్తులవడం నేరమా?
ఈ ఆర్తుల ఆహాకారాలు!?
ఎన్నాళ్లు? ఇంకెన్నేళ్లు??
ప్రభుత్వాధినేతలారా! సంఘ  సంస్కరణాభిలాషులారా!
మేల్కొనండి! వారికి చేయూతనివ్వండి!
సాటి మనుషులపై మమకారం చూపండి!
వారి జీవితాల్లో వెలుగు నింపండి!!
పరా%శీ%కుశం రఘు నారాయణ

గ్రామం :తొర్రూరు
మహబూబాబాద్ జిల్లా
చరవాణి సంఖ్య: 9949749987

# హోలీకి మరో పేరు 'వసంతోత్సవం'



**కుక్కడం (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 25 :** మాడుగుల పల్లి మండలం కుక్కడం గ్రామంలో హోలీ 'రంగుల పండగ' యువత, చిన్నలు, పెద్దలు, చాలా ఆనందంగా నిర్వహించడం జరిగింది. ఈ హోలీ తెలుగు నెలల్లో చివరిది ఫాల్గుణ మాసం. హోలీ పర్వదినం ప్రతి సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు. చతుర్దశి నాడు కాముని దహనం జరిపి మరుసటిరోజు పాల్గుణ పౌర్ణమి రోజు హోలీ పండుగను జరుపుకుంటారు. భారతదేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్ దేశాల్లో కూడా వైభవంగా జరుపుకుంటారు. వసంత కాలంలో వచ్చే పండుగ కాబట్టి పూర్వం ఈ పండుగను 'వసంతోత్సవం' పేరిట జరుపుకునేవారు. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి. ఈ పండుగ సత్య యుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు తెలుపుతున్నాయి. హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం.

### పురాణాలు ఏం చెబుతున్నాయి

హిరణ్య కశ్యపుని సోదరి హోలిక ప్రహ్లాదుని చంపబోయి తాను దహనమవుతుంది. ఆ రాక్షసి చనిపోయిన రోజును పురస్కరించుకుని హోలీ పండుగను నిర్వహిస్తారని కొందరంటారు. ఇంకొందరు ఫాల్గుణ పౌర్ణమి నాడు కాముని పున్నమి పేరిట సంబరాలు జరుపుకుంటారు. సతీవియోగంతో విరాగిలో మారిన పరమేశ్వరుడికి హిమ వంతుని కుమార్తెగా జన్మించిన పార్వతి తో వివాహం జరిపించాలని దేవతలు నిర్ణయించారు. దీంతో పార్వతీ దేవి పై పరమ శివుడి దృష్టి నిలిచేలా చేయమని మన్మథుని సాయం తీసుకున్నారు. మన్మథుడు శివుడిపైకి పూల బాణాన్ని ప్రయోగించి, తపోభంగం కలిగించాడు. తపో భంగంతో తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథున్ని భస్మం చేస్తాడు. అలా కోరికలు దహింపజేసిన రోజు కావడం వల్ల ఆ రోజు కామదహనం పేరుతో మన్మథుడి బొమ్మను గడ్డితో చేసి తగులబెడతారు.

### శాస్త్రీయ కారణాల వల్ల ఏం తెలుస్తోంది..?

శాస్త్రీయ కారణాల గురించి చెప్పుకుంటే వసంత కాలంలో వాతావరణం చలి నుంచి వేడికి మారుతుంది. దీనివల్ల వైరల్ జ్వరం, జలుబు లాంటి వ్యాధులు ప్రబలుతాయి. కాబట్టి కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన, నీటిని చల్లుకోవడం వల్ల ఈ వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందనేది ఒక వాదన. కుంకుమ, పసుపు, బిల్వాలను ఉపయోగించి ఆయుర్వేద వైద్యులు ఔషధ వనమూలికలను తయారు చేస్తారు. తడి రంగుల కోసం, మోదుగ పువ్వుల్ని రాత్రంతా మరిగించి అవి పసుపు రంగులోకి మారేంత వరకు ఉంచుతారు, అది ఔషధ లక్షణాలు కలిగి ఉంటుంది. అందుకని సహజమైన రంగు పొడులను చల్లుకోవడం వల్ల ఔషధముగా పనిచేస్తుందని అర్థం.



# మహిళలకు రక్తదానం చేసి ప్రాణం పోసిన యువశక్తి సభ్యుడు యాదయ్య



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కోసం అడ్మిట్ అయిన శ్రీలతకు యువశక్తి ఫౌండేషన్ సభ్యులు యాదయ్య రక్తదానం చేసి ప్రాణం పోశారు. చాలా అరుదుగా దొరికే బి నెగిటివ్ గ్రూప్ కలిగిన శ్రీలత ప్రసవ సమయంలో రక్తహీనతతో బాధపడుతూ అదే గ్రూపు రక్తదాత కోసం వారి కుటుంబీకులు పడరాని పాట్లు పడ్డారు. ఎంత వెతికినా దొరకకపోవడంతో చివరికి యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాగితాల మధును సంప్రదించారు. ఆయన వెంటనే స్పందిస్తూ తన సభ్యుడైన యాదయ్యను మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి వెంటనే రక్తదానం చేయించారు. దీంతో రక్తహీనతతో పాటు ప్రసవ వేదనతో బాధపడుతున్న శ్రీలతకు ప్రాణగండం తప్పింది. ఈ సందర్భంగా ఆమె  కుటుంబీకులు రక్తదానం చేసిన యాదయ్య తో పాటు సహకరించిన కాగితాల మధుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా కాగితాల మధు యువ శక్తి ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే 20వేల యూనిట్ల రక్తదానం చేసినట్లు తెలుస్తోంది.

# చదువుతోపాటు సమాజంపై అవగాహన ఉండేలా రంగురంగుల అక్షరాలతో విద్యార్థుల జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలి - డిఇఓ గోవిందరాజులు



**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ :** చదువుతో పాటు సమాజంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల జీవితాలలో రంగుల వెలుగులు నింపి వారి సంపూర్ణ ఎదుగుదలకు ఉపాధ్యాయులు అక్షరాలతో రంగులు వేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు అన్నారు. సోమవారం హోలీ పండుగ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా పండిత పరిషత్ ఉపాధ్యాయులు డిఈఓ గోవిందరాజులు కు రంగులు పూస్తూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ... విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆయన హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఏ రకమైన వృత్తిలో రాణించాలన్నా ఆ వ్యక్తిని తీర్చిదిద్దేది ఉ పాధ్యాయులేనని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని అన్నారు. విద్యార్థులకు చదువు నేర్పించి. పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా సిద్ధం చేయడమే కాకుండా జీవితం అనే చదువును సప్త రంగులద్దుతూ నేర్పించాలని అన్నారు. పిల్లలు వారి తల్లిదండ్రుల కంటే అధిక సమయాన్ని పాఠశాలలో ఉపాధ్యాయులతో గడుపుతారని, ఉపాధ్యాయులు తమ పదవీ కాలంలో దాదాపు మూడు తరాల విద్యార్థులను వైద్యులు, ఇంజనీర్లతో పాటు అన్ని రంగాలలో ఉన్నతంగా తయారు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు జగదీష్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.